వైసీపీ ప్రభుత్వంతో రాష్ట్రాభివృద్ధి : మంత్రి డా.అప్పలరాజు

విశాలాంధ్ర-మందస: వైసీపీ పార్టీ అధినేత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని రాష్ట్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. గురువారం మండలంలో బాలిగాం, హరిపురం పంచాయతీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. బాలిగాంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, గ్రామీణ ఆరోగ్య కేంద్రం, హరిపురంలో సచివాలయం, రైతు భరోసా కేంద్రం, సి.హెచ్.సిలో అదనపు గదులను రాష్ట్ర మంత్రి డా.సీదిరి అప్పలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా పారదర్శకంగా పాలనను ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి అందిస్తున్నారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో మరోసారి వైసీపీ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైసీపీని గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డొక్కరి దానయ్య, వైస్ ఎంపిపిలు కొర్నాన ఆదినారాయణ, సీర ప్రసాద్, జెడ్పిటిసి సవర చంద్రమ్మ, మండల పార్టీ అధ్యక్షులు అగ్గున సూర్యారావు, సర్పంచ్‌లు తలగాన చంద్రశేఖర్, జగన్నాథం, పురుషోత్తం, యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ శేషగిరి, బాలిగాం పిఎసిఎస్ అధ్యక్షులు సొర్ర ఢిల్లేశ్వరరావులు పాల్గొన్నారు.

రైలు కిందపడి యువకుడి మృతి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలంలో గల ఎత్తురాళ్లపాడు గ్రామానికి చెందిన కెళ్ళి మహేష్(24) గురువారం సాయంత్రం హరిశ్చంద్రపురం రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో రైలు కిందపడి మృతి చెందాడు. మహేష్ తగరపువలసలో దీవీస్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. అయితే అనారోగ్యం రిత్యా సంక్రాంతి ముందే గ్రామానికి వచ్చిన మహేష్ గురువారం ఉదయం విశాఖపట్నం వెలుతున్నానని చెప్పి బయలుదేరి వెళ్లాడు. అయితే సాయంత్రానికి ఎక్కడ నుంచి వచ్చాడో, ఏమీ జరిగిందో తెలియదు కానీ హరిశ్చంద్రపురం ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద తన ద్విచక్రవాహనం నిలిపి సమీపంలో రైలు కిందపడి మృతి చెందాడు. మృతుడు తండ్రి క్రిష్ణారావు కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మృతినికి తల్లి శాంతమ్మ, తండ్రి క్రిష్ణారావు, ఇంటర్ మీడియట్ చదువుతున్న చెల్లి స్వాతిలు ఉన్నారు. ప్రయోజకుడైన కుమారుడు కుటుంబాన్ని ఉద్ధరిస్తాడని ఎన్నో ఆశలు పెట్టుకున్నామని, ఇంతలోనే ఈఅఘాయిత్యాన్ని పునుకున్నాడని కుటుంబసభ్యులు రోదిస్తున్నారు. అందరిలో ఎంతో కలిసికట్టుగా ఉన్న మహేష్ ఇలా మృతిచెందడంతో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. ఈమేరకు పలాసా జీఆర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం పలాసా రైల్వే అసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

ఆడవరంలో వినూత్నంగా జెండాలు

జెండా అభిమానాన్ని చాటుకున్న ఉమాకవి

విశాలాంధ్ర-గార : ఆడవారం ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు భోగెల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వినూత్నంగా జెండాలు తయారుచేస్తున్నారు. ఊలుదారాలు, కూరగాయలు క్యారెట్, క్యాబేజీ, పచ్చిమిర్చి, బంగాళదుంపలు, పూలు మందారం, గన్నేరు, నిత్యమల్లి, నందివర్ధనం, పచ్చని ఆకులతో తయారుచేయడం కాకుండా, రక్షాబంధన్ రోజు రాఖీ జెండాలు, జెండా టోపీలు వినూత్నంగా తయారు చేయడమే కాకుండా పాఠశాలకు మూడు రంగుల జెండా రంగును వేసి దేశభక్తిని చాటుకున్నారు. అదేవిధంగా కుమారుడు ప్రవీణ్‌సాయి పెండ్లికి గత జనవరి 26 రిపబ్లిక్ డే రోజున గోధుమరాయి వేసినప్పుడు రోకలి, తిరగలి, వాటికి కూడా జెండాలు కట్టి దేశభక్తి చాటుకున్నారు. మూడు రంగులు జెండా ముచ్చటైన జెండా తయారుచేశారు. నేడు ఊలుతో జెండా తయారుచేయడం జరిగింది. ఈ సందర్భంగా గాంధీ, నెహ్రూ, సుభాషే చంద్రబోష్ దేశనాయుకుల ఫోటోలు తయారుచేసి వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ ఉపాధ్యాయులు సోనిమి పాపరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టపగలు పలాసలో చోరీ

లక్ష 50వేల రూపాయల నగదు అపహరణ

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధి తిలక్‌నగర్‌లో ఒక ఇంటిలో గురువారం పట్టపగలు చోరీ జరిగింది. కాశీబుగ్గ పోలీసులు అందించిన వివరాలిలా ఉన్నాయి. కాశీబుగ్గలో పెరడైజ్ రెస్టారెంట్ నడుపుతున్న వూన గోవింద్ కుటుంబం తిలక్‌నగర్‌లో నివాస ముంటుంది. గురువారం ఉదయం ఎప్పటిలాగే గోవింద్ రెస్టారెంట్ నిర్వహణకు వెళ్లగా భార్య సోని బంధువుల ఇంటికి బరంపురం వెళ్లింది. గోవింద్ కుమార్తె రోషిణి ఒక్కర్తె ఇంటి వద్ద ఉండగా ముందుగా అనాథ ఆశ్రమంకు విరాళం అందించాలని ఒక వ్యక్తి ఇంటికి రాగా ఇంటిలో ఎవరు లేరని, విరాళాలు ఏమీ ఇవ్వలేమని రోషిని చెప్పి ఆయనను పంపేసింది. మధ్యాహ్నం 12.30గంటల సమయంలో ఇద్దరు భార్య, భర్తల వలే ఇంటికి వచ్చి శుభలేఖ ఇవ్వాలని ఇంటి లోపలికి చొర బడ్డారు. అనంతరం రోషిని జుట్టు, మెడ పట్టుకొని బలంగా దెబ్బలు కొట్టి అరిస్తే చంపేస్తామని బెదిరించి రోషిని చేతే ఇంటిలోని బీరువాలు, అలమారాలు తాళాలు తీయించి మాకు బంగారం వద్దు నగదు ఎక్కడెక్కడ ఉందో చూపించమని బెదిరిస్తూ ఎక్కడెక్కడ ఉన్న నగదునంతా దోచుకొని మెడపైకి, క్రిందకు ఇరుమార్లు తిప్పి మరోమారు ఆమెపై దాడి చేసి అరిచినా.. బయట వారికి చెప్పినా చంపేస్తామని బెదిరించి నగదు దోచుకెళ్లారు. వీరు ద్విచక్ర వాహనంపై వెళ్లడం మాత్రం రోషిని చూసి బయట వారికి చెప్పడానికి, అరవడానికి ఓపిక లేక తండ్రికి ఫోన్ చేసి చెప్పడంతో తండ్రి రెస్టారెంట్ నుంచి హుటాహుటిన ఇంటికి చేరుకొని ఇంట్లోని పరిస్థితిని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కాశీబుగ్గ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

ఆలయ భక్తుల ఇబ్బందులు

విశాలాంధ్ర-జలుమూరు : శ్రీముఖ లింగంలో భక్తుల కోసం నిర్మించిన టాయిలెట్స్ గత ఏడాది శివరాత్రికి నామమాత్రంగా తెరిచి శివరాత్రి అనంతరం మూసివేయడం సరికాదని సామాజిక కార్యకర్త రాజశేఖర్ ప్రశ్నించారు. దీంతో శ్రీముఖలింగేశ్వరాలయానికి వచ్చిన భక్తులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారు. తక్షణమే డిపిఓ, ఎంపీడీవో స్వయంగా పరిశీలించి టాయిలెట్స్ తెరిపించి భక్తులకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

దళితవాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

డీహెచ్‌పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి

విశాలాంధ్ర-పాతపట్నం: మండలం సింగిపురం గ్రామం, ఎస్సీ వాడ ఊరు పుట్టి స్మశానం పుట్టి ఇన్నేళ్లు గడిచినప్పటి కూడా స్మశానం రహదారి కరువు అయినప్పటికీ అధికారులు, పాలకులు పట్టించుకోక పోవడం దారుణమని, వెంటనే రహదారి సౌకర్యం కల్పించాలని దదళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి యడ్ల గోపి కోరారు. ఈమేరకు తహశీల్దార్‌కి గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ దళిత వాడలంటే పాలకులకు ఎప్పుడూ చిన్న చూపే అని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవే కాక జిల్లాలో అనేక దళిత వాడల్లో మౌలిక సదుపాయాలు అధ్వానంగా ఉన్నాయని, ఓట్ల కోసం దళితుల పక్షం అని చెబుతున్నారు తప్ప చిత్త శుద్ధితో దళితుల అభ్యున్నతికి కృషి చేయడంలేదని విమర్శించారు. దళిత వాడల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారకుంటే ఉద్యమాలు ఉధృతం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు కోల చిన్నారావు, బొమ్మాళి మురళి తదితరులు పాల్గొన్నారు.

దాతల సాయం కోసం ఎదురుచూపు

విశాలాంధ్ర-కవిటి : మండలంలోని కే కొత్తూరు గ్రామానికి చెందిన నీలగిరి అరుణ్ కుమార్, పద్మ దంపతుల కుమారుడు నీలగిరి జస్వంత్ ప్రమాదవ శాత్తు వెన్నుపూస విరిగి ఆసుపత్రి పాలయ్యాడు. రెక్కాడితే కానీ డొక్కాడని కుటుంబం కావడంతో కన్న కొడుకుకి వైద్యం చేయించుకునే ఆర్థిక స్తోమత అంతంత మాత్రంగా వుండడంతో దాతల సహ కారం కోసం ఎదురుచూస్తున్నారు. జస్వంత్ ప్రస్తుతం విశాఖపట్నం అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. చికిత్స మొత్తానికి సుమారు 30లక్షలు రూపాయలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపినట్లు జస్వంత్ తల్లిదండ్రులు తెలిపారు. ఈ మేరకు విశ్రాంత డిఎస్పి ఎస్‌వివి ప్రసాద్ రావు స్పందించి పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని జస్వంత్ కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే మెరుగైన వైద్యానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మరింత మంది దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. దాతలు 9885095948 ఫోన్‌పే నెంబర్‌కు ఆర్థిక సాయమందజేయాలని కోరారు.

అన్నక్యాంటీన్‌కు రూ.10వేలు వితరణ

విశాలాంధ్ర -కోటబొమ్మాళి/సంతబొమ్మాళి: కోటబొమ్మాళి మండల కేంద్రంలోగల తెలుగుదేశం కార్యాలయం అవరణలో పేదల కోసం ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్‌కు సంతబొమ్మాళి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన తంగి రమణమూర్తి కుమారుడు, కుమార్తె రామ్మోహన్ సాయి, జోష్న పుట్టినరోజు సందర్భంగా గురువారం రూ. 10వేలను వితరణగా అందజేశారు. పిల్లల పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలకు రూ.5లకే భోజనం అందించే నేపధ్యంలో రూ.10లును అందజేశానని ఆయన తెలిపారు. ఈ మొత్తాన్ని అన్నక్యాంటీను నిర్వాహకులు లాడి శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపీపీలు తర్ర రామక్రిష్ణ, వెలమల విజయలక్ష్మి, టీడీపీ నాయకులు వెలమల కామేశ్వర రావు, నంబాళ్ల శ్రీనివాస్, పట్ట సింహాచలం, కోరాడ పెద్దగోవింద, కోరాడ గోవిందరావు, గొందు లక్ష్మణరావు అచ్చెయ్యరెడ్డి తదితరులు ఉన్నారు.

గంజాయి రవాణాపై పోలీసులు దాడులు

విశాలాంధ్ర-మందస : గంజాం అక్రమ రవాణాపై మందస పోలీసులు ఉక్కుపాదం మోపారు. మండలం కొత్తపల్లి జాతీయ రహదారి సమీపంలో ఒడిస్సా రాష్ట్రం బరంపురం వైపు కారులో గంజాయి తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. బరంపురంకు చెందిన బల్లు మజ్జి, కేరళకు చెందిన బినేష్, బేలికృష్ణ అజనల్‌ల నుంచి 7కేజీల 900 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సంఘటనపై మందస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రిజిస్ట్రేషన్‌లో నిబంధన పాటించండి

విశాలాంధ్ర-ఆమదాలవలస : సచివాలయంలో పేదల ఇల్లు రిజిస్ట్రేషన్ సమయంలో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సీనియర్ అసిస్టెంట్ కంచరాపు వెంకట్ రాజేష్ బాబు సూచించారు. గురు వారం సబ్ రిజిస్టర్ కార్యాలయం పరిధిలో గల సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస, ఎల్ ఎన్ పేట సచివాలయ సిబ్బందికి సూచనలు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ సులభతరంగా ఉండేందుకు పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్లు ప్రక్రియ సచివాలయం నుండి శ్రీకారం చుట్టిందన్నారు. అవగాహన సదస్సులో సబ్ రిజిస్టర్ బి.అరుణ, జూనియర్ అసిస్టెంట్ సీపాన లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ క్రికెట్ విజేత సంతబొమ్మాళి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో నియోజకవర్గం స్థాయిలో సంతబొమ్మాళి క్రికెట్ జట్టు విజేతగా నిలిచిందని సంతబొమ్మాళి మండలం కార్యదర్శి లు సంఘము అధ్యక్షులు దుంపల శ్రీనివాసరావు తెలిపారు. గత కొద్దిరోజులుగా ప్రారంభమైన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలలో సచివాలయం స్థాయి నుంచి క్రీడలు జరుగుతున్న విషయం విదితమే. ఇందులో భాగంగా గృవారం జరిగిన నియోజక వర్గం స్థాయి పోటీలలో సంతబొమ్మాళి క్రికెట్ జట్టు విజేతగా నిలిచి, జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన తెలిపారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు కవిటి-1 సచివాలయం జట్టు

విశాలాంధ్ర-కవిటి: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి క్రికెట్ పోటీలకు కవిటి సచివాలయం-1 జట్టు ఎంపికైనట్లు సర్పంచ్ పూడి లక్ష్మణరావు తెలిపారు. గురువారం ఇచ్ఛాపురంలో జరిగిన ఆడుదాం ఆంధ్ర నియోజకవర్గ స్థాయి క్రికెట్ పురుషులు పోటీలలో కవిటి మండలం (కవిటి 1 సచివాలయం) జట్టు, ఇచ్ఛాపురం జట్టు పై విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు నియోజకవర్గం నుండి అర్హత సాధించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు సర్పంచ్ పూడి లక్ష్మణరావు, ఏవో వీరభద్ర స్వామి అభినందించారు.

కొండములగాంలో జయహో బీసీ కార్యక్రమం

విశాలాంధ్ర-రణస్థలం : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులుమాన్య నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు. కొండములగాం గ్రామంలో జరుగుతున్న జయహో బీసీ కార్యక్రమంలో పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి, ఎచ్చెర్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కిమిడి కళా వెంకట రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ చేస్తున్న అరాచక పాలనపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, మండలంలో గల బీసీ నాయకులు, మండల ముఖ్య నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, పార్లమెంట్ కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, క్లస్టర్ ఇన్‌చార్జ్ లు, యూనిట్ ఇంచార్జ్ లు, మాజీ జడ్పీటీసీ లు, మాజీ ఎంపీపీ లు, ఇతర నాయకులు, గ్రామ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, మహిళలు, యువత తదితరులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

భీమిలి సభ నుంచి ఎన్నికల శంఖారావం

వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం : వైసీపీ ఉత్తరాంధ్ర రీజియన్ పరిధిలోని నాయకులు, ప్రజాప్రతినిధు లను రానున్న ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు ఈనెల 27వ తేదీన భీమిలి నియోజకవర్గంలోని సంగివలసలో సభ నిర్వహించనున్నట్లు పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈసభలో వైసీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి పాల్గొని నాయకులు, ప్రజాప్రతినిధు లకు దిశానిర్దేశం చేయడం ద్వారా భీమిలి నుంచి ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుడతారని వెల్లడించారు. స్థానిక వైసీపీ కార్యాలయం ఆవరణలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు మరోసారి తెలియజేసి వారిని ఉత్తేజితులను చేయడమే ఈసభ ఉద్దేశమని చెప్పారు. ఈసభలో ఉత్తరాంధ్రలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఐదు వేలు చొప్పున రెండు లక్షల మంది వరకు ప్రజాప్రతినిధులు, గృహ సారథులకు స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. ఇలాంటి సభలే రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగుచోట్ల నిర్వహిస్తామన్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ సీఎం జగన్ ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చూడుతుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కూడా విజయం మనదేనని అందువల్ల మరింత ఉత్సాహంతో పార్టీ శ్రేణులు ఈసమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇంఛార్జి మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈసభ చారిత్రాత్మకంగా నిలిచి పోయేలా విజయవంతం చేయాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో ఎంఎల్సీ నర్తు రామారావు, ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య, శాసన సభ్యులు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్, బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, రాజాపు హైమవతి అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ ఆశాలత గుప్త, ఎంపీపీ ఆరంగి మురళి, డిసిసిబి అధ్యక్షుడు కరిమి రాజేశ్వరరావు, యువనేతలు ధర్మాన రామమనోహర్ నాయుడు, తమ్మినేని చిరంజీవి నాగ్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మికగూడ గిరిజనులపై దాడి

- గ్రామం ఖాళీ చేయకపోతే రేషన్, విద్యుత్, తాగునీరు కట్
- భయం గుప్పిట్లో గిరిజనులు....
- ప్రాణభయం ఉందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

విశాలాంధ్ర-హిరమండలం : గురువారం ఉదయం 9 గంటల ప్రాంతంలో మండలంలోని ఎం.అవలంగి పంచాయతీలోని బొమ్మికగూడ లోని 20 గిరిజన కుటుంబాలపై ఎం.ఆవలింగి గ్రామంలోని 40 మంది బీసి పురుషులు దాడి చేసినట్లు సవర ప్రసాద్‌తోపాటు గ్రామ గిరిజనులు, సిపిఐ నాయకులు గురు వారం పోలీస్ స్టేషన్‌లో గురువారం మధ్యాహ్నం పిర్యాదు చేశారు. ఎం.ఆవలింగి గ్రామానికి చెందిన పడాల రఘు, గండివలస సిమ్ముడు, లావేటి రవి, సొమ్మునారాయణ, పోలరాజుతో పాటు 40 మంది జెసిబి సహాయంతో ..కత్తులు, కర్రలతో వచ్చి గ్రామాన్ని ఖాళీ చేయాలని దాడి చేశారని గ్రామం ఖాళీ చేయకుంటే గ్రామానికి వెళ్లే రహదారి ధ్వంసం చేసి విద్యుత్, తాగునీరు, రేషన్ బియ్యం అందకుండా చేస్తామని బెదిరించారని పిర్యాదులో పేర్కొన్నారు. దీంతో భయం గుప్పిట్లో 20 కుటుంబాలు ప్రజలు పోలీస్ స్టేషన్‌లో వచ్చి సిపిఐ నాయకుల సహాయంతో పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశామని విలేకరులకు గిరిప్రజలు తెలిపారు. స్థానిక ఎస్సై జి నారాయణ స్వామి కేసు నమోదుచేసి విచారణ జరుగు తున్నట్లు తెలిపారు. మాగ్రామానికి వెళ్లాలంటే భయమేస్తుందని ఏక్షణం ఏం జరుగుతుందోనని ప్రాణం గుప్పెట్లో పెట్టి ఉన్నామంటున్నారు. బొమ్మకగూడ ప్రజలు, గిరిజన ప్రజలకు అండగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర వెంకట రమణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లండవెంకటరావు, మండల కార్యదర్శి మేకల తులసి లు అండగా నిలిచి మేమున్నామని భరోసా నిస్తున్నారు. ఇదంతా భూములు కోసం గొడవ 20 ఏళ్ళుగా నడుస్తుంది.

ఓటు వేయడం మన బాధ్యత

- యువత వయో వృద్ధులను ఆదర్శంగా తీసుకోవాలి
- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లాలో ఓటు హక్కు వినియోగించు కుంటున్న వయోవృద్ధులను యువత ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ పేర్కొన్నారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమం స్థానిక బాపూజీ కళామందిర్‌లో గురువారం నిర్వహించారు. కార్యక్రమానికి కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో నూతన ఓటర్లు పాల్గొన్నారు. ముందుగా వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఓటర్లు, అధికార్లు, సూర్యమహల్ జంక్షన్ నుండీ జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ జండా ఊపి ర్యాలీ ప్రారంభించారు. ర్యాలీ ఏడు రోడ్లకుడలి చేరుకొని మానవహారం నిర్వహించారు. అనంతరం బాపూజీ కళామందిర్ లో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశంలో సుమారు 96కోట్ల మంది ఓటర్లు ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగించుకొని భాగస్వాములు కావాలన్నారు. స్వతంత్రం వచ్చిన వెంటనే మనకి ఓటు హక్కు వచ్చిందన్నారు. ప్రతి ఒక్కరికి ఓటు యొక్క ప్రాముఖ్యత తెలియజేసేందుకు భవిష్యత్ భాధ్యతను నిర్వహించి దేశానికి సేవ చేయాలని, ప్రతీ విద్యార్థి, యువత ఓటు హక్కు వినియోగించుకుంటున్న వయో వృద్ధులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

జాయింట్ కలెక్టర్, స్వీప్ నోడల్ అధికారి ఎం.నవీన్ మాట్లాడుతూ 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో ఒక వ్యక్తి 10 నుంచి 12సార్లు మాత్రమే ఓటు వేసేందుకు అవకాశం ఉంటుందని, వివిధ దేశాల్లో అందరికీ ఓటు హక్కు ఉండేది కాదన్నారు. ఓటు హక్కు కోసం చాలా మంది కృషి చేశారన్నారు. వారి కృషి మనకు 18సం.లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కలిగిందని, ఓటు ఆవశ్యకతను వివరించారు. ప్రతీ ఒక్కరు దేశ అభివృద్ధి కోసం విధిగా ఓటు హక్కు వినియోగించుకొని అభివృద్ధికి సహకరించాలని అన్నారు. రెవెన్యూ డివిజినల్ అధికారి, శ్రీకాకుళం నియోజకవర్గం ఎన్నికల అధికారి సిహెచ్ రంగయ్య ఓటు ప్రాముఖ్యత వివరిస్తూ భారత రాజ్యాంగం 18 సం.లు నిండిన ప్రతి ఒక్కరికి ఎన్నికల కమిషన్ ఓటుహక్కు కల్పించిందన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం నిర్వహిస్తు చనిపోయిన ఓటర్లను తొలగించడం, 18 సం.లు నిండిన వారికి నమోదు చేసి ఓటు హక్కు కల్పించడం వంటి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నూతనంగా ఓటు హక్కు కలిగిన యువతీ, యువకులకు ఓటరు కార్డులు అందజేశారు. ప్రతి ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకుంటున్న వయో వృద్ధులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమానికి హాజరైన ప్రతీ ఒక్కరితో జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ప్రతిజ్ఞన చేయించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, కె.వి.అప్పల నాయుడు, ఏ.పి.ఓ. (ఎం అండ్ ఇ) డ్వామా, ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్, మహిళా కళాశాల ప్రిన్సిపల్, సన్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ జయరాం. వివిధ విద్యాసంస్థలం అధినేత జామి భీమశంకర్ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె. చెన్నకేశవ రావు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, ఓటర్లు పాల్గొన్నారు.

మహిళలకు మేలు చేకూర్చిన జగన్‌కు ఓటు వేసి గెలిపించండి

రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్

విశాలాంధ్ర-జలుమూరు: మహిళల అభ్యున్నతి కోసం మహిళలను లక్షాధికారులను చేయడం కోసం మహిళలపై ఎంతో నమ్మకంతో అన్ని పథకాలు వారి పేరిటే ఇవ్వడం జరిగిందని, సీఎం నమ్మకాన్ని నిలబెట్టాలని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ కోరారు. గురువారం జలుమూరు మండలం చల్లవానిపేట వంశధార కళాశాల ఆవరణంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పాలనా కాలంలో మహిళలును మోసం చేసిన ఘనత ఆయనదైతే... మహిళలకు అన్నింటా పెద్దపీట వేయడం ఘనత జగన్మోహన్ రెడ్డి గారిదని ఆయన పేర్కొన్నారు. మహిళలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని మహిళలు అందరూ అండగా నిలబడి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని ఆయన కోరారు. అనంతరం రాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ మేలుచేస్తేనే ఓటు వేయండి అని చెప్పిన దమ్మున్న నాయకుడు చంద్రబాబునాయుడని అన్నారు. మాయమాటలు చెప్పి మహిళలను మోసం చేసిన చంద్రబాబు నాయుడుకు విలువైన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి అన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా 4 విడత చెక్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ వాన గోపి, వైస్ ఎంపీపీ తంగి మురళీ కృష్ణ, మండల ప్రత్యేక ఆహ్వానితులు పైడి విఠల్, పిఎసిఎస్ అధ్యక్షులు మొజ్జాడ శ్యామలరావు, మండల పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, జెసిఎస్ కన్వీనర్ ధర్మాన జగన్ జలుమూరు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బాబుకే అభివృద్ధి సాధ్యం : కలమట

విశాలాంధ్ర-మెళియాపుట్టి : రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ముందుకు తీసుకుని వెళ్ళగలిగేది మాజీ ముఖ్యమంత్రి, దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే కలమట వెంకటరమణ అన్నారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమాన్ని మండలంలో గల జాడుపల్లి గ్రామంలో గురువారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిపి ముందుకు వెళుతున్న నేపథ్యంలో భాగంగా మిని మేనిఫెస్టోలో అంశాల వివరాలు వివరించారు. భవిష్యత్ తరాలలో యువత, మహిళలు, రైతులకు ఇస్తున్న హామీలను గ్రామంలోని వీధులలో పర్యటించి ఇంటింటికి వెళ్లి, భవిష్యత్తులో దేశం పార్టీ, జనసేన పార్టీలు చేపట్టనున్న హామీలను తెలియజేస్తు కరపత్రాలను పంపిణీ చేశారు. ఆయనతోపాటుగా మండల ప్రధాన కార్యదర్శి వసంత్, తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు బూర్లే లలితకుమారి, ఎంపీటీసీ కదంబాల సుజాత పైడ్రాజు, కోదండ, ప్రభా, వల్లభ, ఖగి, లోకేష్, రామారావు, చక్రి, కృష్ణ, మోహన్, ఢిల్లీ, శశి, శ్రీను, దేశంపార్టీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ గ్రామాలకు చెందిన పలువురుతో పాటు గ్రామస్తులు, తదితరులున్నారు.

ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి

వ్యక్తిత్వ వికాస నిపుణుడు సతీష్

విశాలాంధ్ర-కవిటి : పరీక్షల సమయంలో విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు సతీష్ మాకెనా విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మండపంలోని రాజపురం ఆదర్శ పాఠశాలలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు సతీష్ మాకెనా పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులకు ప్రత్యేక వికాస ప్రేరణ తరగతులను నిర్వహించారు. విద్యార్థులు ఎల్లవేళల ఉత్సాహంగా ఉత్తేజపరితంగా జీవనం సాగించాలని అన్నారు. విద్యార్థులకు పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఈశ్వరరావు, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

ఝాన్సీనాయుడుకి నివాళులు

విశాలాంధ్ర-జలుమూరు: మండలం, తమ్మయ్య పేట గ్రామం, మాజీ సర్పంచ్, పార్లమెంట్ పార్టీ మహిళ సెక్రటరీ గురుబిల్లి ఝాన్సీ నాయుడు మాతృమూర్తి పూజారి సర్వాణి అమ్మ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. వారి పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ జడ్పీటీసీ సభ్యులు బగ్గ సుగుణమ్మ మరియు మహిళ కమిటీ సభ్యులు ఉన్నారు.

ఉపాధి హామీ పనులు ప్రారంభం

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రాజపురం గ్రామంలో గల గుండమ్మ చెరువులో ఉపాధి హామీ పనులను స్థానిక సర్పంచ్ సనపల జానకి రావు, ఎంపీటీసీ సభ్యులు సనపల కృష్ణారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో వలసల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతగానో కృషి చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిడి చంద్రయ్య,పత్రి తరిణి,బుడంకాయల వెంకటరావు తో పాటుగా ఉపాధిహామీ మేట్లు,ఉపాధిహామీ వేతనదారులు పాల్గొన్నారు.

టీడీపీ కుటుంబసభ్యులంతా కలిసికట్టుగా ముందుకెళ్ళాలి

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వైకాపా అవలంభించే ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల మధ్య ఎండగట్టేందుకు టీడీపీ కుటుంబ సభ్యులంతా కలిసికట్టుగా పోరాడి వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించేందుకు కృషి చేయాలని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసనసభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. గురువారం అచ్చెన్నాయుడు నిమ్మాడ గ్రామంలో తన క్యాంపు కార్యాయలంలో ఉన్నారన్న విషయం తెలుసుకన్న కార్యకర్తలు, నాయకులు జిల్లా నలుమూలలు నుంచి పెద్ద ఎత్తున ఆయన కలుసుకొని తమ సమస్యలు తెలియజేశారు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు వారికి పలు సూచనలు, సలహాలు చేశారు. మళ్ళీ టీడీపీ అధికారంలోకి వస్తుందని అప్పటి వరకు ఈ సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలని కార్యకర్తలను పిలుపు నించారు. అలాగే కోటబొమ్మాళి పంచాయతీ బంజీరుపేట గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అచ్చెన్నాయుడుకు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఓటర్ దినోత్సవ కార్యక్రమం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : జిల్లా ఓటరు నమోదు అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎస్ పీ పీ అధికారి బి.పద్మావతి ఆధ్వర్యంలో ఎచ్చెర్ల నియోజకవర్గం రణస్థలం మండల కేంద్రంలో ఓటు నమోదులో భాగంగా రణస్థలం మండల కేంద్రంలో ర్యాలీ జరిగింది. అనంతరం రామతీర్థాలు జంక్షన్లో అధికారులు, నాయకులు మాట్లాడుతూ 18 యేళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలి అన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రణస్థలం మండల తహశీల్దార్ యస్. కిరణ్ కుమార్, ఎలక్షన్ డీటీ శ్రీనివాస్, ఎంపీపీ ప్రతినిది పిన్నింటి సాయికుమార్ ,ఎచ్చెర్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొత్తకోట్ల సింహాద్రి నాయుడు రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు కె .లక్ష్మీ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆబోతుల జగదీష్ నాయుడు, సోషల్ మీడియా కన్వీనర్ మీసాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలి అని సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న అన్నారు. గురువారం మేఘవరం, మరువాడ పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులకు, కార్యకర్తలతో పార్టీ గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయుకులు సూరాడ దనారాజు, సూరాడ భీమారావు, సూరాడ దాసురాజు, దర్మార్జునరెడ్డి, ధూపాన కృష్ణ, కర్రి విష్ణుమూర్తి, సవ్వాన ప్రసాదరావు, పంగ అసిరినాయుడు, పరపటీ రాజు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కర్పూరిఠాగూర్‌కు భారతరత్న ప్రకటించటంపై జిల్లా నాయీబ్రాహ్మణులు హర్షం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : బీహార్ మాజీ ముఖ్యమంత్రి, నాయీబ్రాహ్మణుల ముద్దుబిడ్డ అయిన కర్పూరి ఠాగూర్‌కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించి నందుకు జిల్లా నాయీబ్రహ్మణుల సంఘ ఉపాధ్యక్షులు నౌగాపు నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నాగరాజు మాట్లాడుతూ కర్పూరి ఠాగూరు వెనుక బడిన కులాలకోసం చేసిన కృషిని గుర్తిస్తూ ఆయన శతజయంతి సందర్భంగా కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రకటించిందన్నారు. ఆయన పాట్నాలో జర్మించి బీహార్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా 19970లో మొట్టమొదటి సారిగా బీహార్ ముఖ్యమంత్రిగా పదవిస్వీకారం చేశారని, ఇంతో మహోన్నతం కలిగిన వ్యక్తిగా, జననాయక్‌గా ఆదర్శబావాలు కలిగిన వ్యక్తిగా ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారని, ముఖ్యంగా అయన విద్యార్థి దశలోనే క్విట్ ఇండియా ఉద్యమ పోరాటంలో జైలు జీవితం కూడా గడిపారని నాగరాజు తెలిపారు. అంత మహోన్నత వ్యక్తికి ఈ అవార్డు ప్రకటించటం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. హర్షం వెల్లబుచ్చినవారిలో జిల్లా నాయీబ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు కుప్పిలి వెంకటరావు, నౌగాపు అమ్మాజీరావు, గొల్ల పల్లి సంజీవరావు, ఇప్పిలి అప్పన్న, చిగురువలస శ్రీనివాసరావు, కనకరాజు, తెలగవలస మోహనరావు, నవిరి నరేష్, అరబింద్, తెలగవలస శంకర్, పి.రాందాస్ తదితరులు ఉన్నారు.

సంఘటిత పోరాటం ద్వారా పరిష్కారమైన అంగన్వాడీల సమస్యలు

విశాలాంధ్ర-మందస : అంగన్వాడీలు సంఘటితంగా సమ్మె, పోరాటం ద్వారానే అంగన్వాడీల సమస్యలు పరిష్కరమయ్యాయని అంగన్వాడీల జిల్లా కోశాధికారి హైమావతి అన్నారు. గురువారం మందస అన్నపూర్ణమ్మ అమ్మవారి గుడి వద్ద అంగన్వాడీల విజయోత్సవ సభ నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్రరైతు సంఘం జిల్లాకార్యదర్శి కె.మోహనరావు, సిఐటియు జిల్లాకార్యదర్శులు ఎన్.గణపతి, ఎస్.లక్ష్మీనారాయణ, మండల కన్వీనరు పి.దేవేంద్ర, దిలీప్‌కుమార్, యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ జి.కోదండరామ్‌పూర్ణ, ఆర్.పరమేశ్వరరావు, పి.జగన్మోహనరావు, ఎస్.సోమనాథం, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -పలాస : ప్రభుత్వం పింఛనుదారుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పింఛనుదారుల సంఘం పలాస యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు తమ్మినేని మాధవరావు, నెమలిపురి అప్పారావులు డిమాండ్ చేశారు. పలాస తహశీల్దార్ కార్యా లయం వద్ద గురువారం ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పలాస సబ్ ట్రెజరీ పరిధిలో గల సుమారు 46 మంది రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారని, పెండింగ్‌లో ఉన్న డి.ఆర్.లను రిలీజ్ చేయాలని, అనారోగ్య సమస్యలకు హెల్త్ స్కీమ్‌లో పొందుపరచాలని, రెండు లక్షల హెల్త్ స్కీంలను ఐదు లక్షలకు పెంచాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా డి.ఆర్‌లు పెంచాలని కోరారు. గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో కుమార్ నాయిక్, బి.నర్సింగరావు, దువ్వాడ ఆనందరావు, జగ్గారావు, సుడియా సత్యనారాయణ, ఎం.లక్ష్మీనారాయణ, ఆర్.సుందరరావు, ఆర్.దుర్యోధన పాల్గొన్నారు.

సమాజ సేవలో ఉద్దానం యూత్ క్లబ్ ఎప్పుడు ముందుంటుంది

- సర్పంచ్ శ్రీ రామ్ ప్రసాద్

విశాలాంధ్ర-కవిటి : సమాజ సేవలో ఉద్దానం యూత్ క్లబ్ ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని బొరివంక సర్పంచ్ బెందాళం శ్రీరామ్‌ప్రసాద్ అన్నారు. ఈమేరకు గురువారం మండలంలోని బొగిడియపుట్టుగ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉద్దానం యూత్ క్లబ్ సమకూర్చి ఐడెంటిటీ కార్డులను విద్యార్థులకు గురువారం పంపిణీ చేసే కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వంశీకృష్ణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ శ్రీ రామ్ ప్రసాద్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్దానం యూత్ క్లబ్ గత పదేళ్లగా ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు తమ వంతుగా సహాయ సహకారాలు అందజేస్తుందని అందుకు ఈరోజు జరిగిన కార్యక్రమం నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు దుద్ది సతీష్ కుమార్,పాఠశాల ఉపాధ్యాయులు ఎం.రాజేష్, ఉద్దానం యూత్ క్లబ్ అధ్యక్షులు దీనబంధు, కార్యవర్గ సభ్యులు తిరుపతి, గున్న రవి, బోనమాలి మజ్జి, పాఠశాల చైర్మన్ చరిమన్ గులాటీ, బోగిడియపుట్టుగ గ్రామ పెద్దలు, వెంకటేష్, బాసుదేవ్, రామ్మూర్తి, ధర్మరావు, సురేంద్ర, శివయ్య, దోన్ను తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాలు పంపిణీ

విశాలాంధ్ర -సారవకోట/జలుమూరు: మండలం బద్రి, బైదలాపురం సచివాలయ పరిధిలోని గ్రామాలలో ఎంపికైన నేత్ర సంబంధిత రోగులకు డాక్టర్ వైయస్సార్ కంటి వెలుగు ఉచిత కళ్లద్దాలను పంపిణీ చేశారు. స్థానిక సచివాలయ వైద్య సిబ్బంది రోగుల ఇళ్ల వద్దకు వెళ్లి కళ్లద్దాలను అందజేశారు. ఇటీవల నిర్వహించిన "జగనన్న ఆరోగ్య సురక్ష" వైద్య శిబిరాలలో నేత్ర స్క్రీనింగ్ పరీక్షలలో ఎంపికైన రోగులకు కళ్లద్దాలను పంపిణీ చేస్తున్నామని వైద్య సిబ్బంది తెలిపారు.

నాయీబ్రాహ్మణులను జగన్ మోసం చేశారు

విశాలాంధ్ర -జలుమూరు : వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత నాయీబ్రాహ్మణ సామాజిక వర్గాన్ని మోసం చేసిందని ఆ సంఘ జిల్లా సాధికార కమిటీ కన్వీనర్ కుప్పిలి వెంకటరావు అన్నారు. చల్లవాని పేటలో జలుమూరు, సారవకోట మండలాల సభ్యుల సమావేశం జరిగింది. గత ప్రభుత్వం పాలనలో ఆదరణ పథకం, బ్యాంకు రుణాలతో ఆదుకున్నారని, ప్రస్తుతం ఎటువంటి పథకాలు అమలు చేయడం లేదని వాపోయారు. కార్యక్రమంలో సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

విప్లవ యోధుడు లెనిన్ పోరాట స్ఫూర్తితో కాకరాపల్లి ఉద్యమం సాగాలి

వడ్డితాండ్ర లెనిన్ శతవర్ధంతి సభలో తాండ్ర ప్రకాష్ పిలుపు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : అణగారిన వర్గాల ప్రజల పక్షాన నిలబడిన లెనిన్ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం ప్రపంచ వినువీధుల్లో శ్రామిక జెండాను ఎగరవేశాడనీ మానవాళి చరిత్రలోనే నూతన శకాన్ని ఆవిష్కరించాడని ఆయన అందించిన పోరాట స్ఫూర్తితో కాకరాపల్లి ఉద్యమాన్ని కొనసాగించాలని సిపిఐ యం.యల్ న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాష్ పిలుపునిచ్చారు. ఈరోజు శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం వడ్డితాండ్ర మత్స్యకార గ్రామంలో నిర్వహించిన లెనిన్ శతవర్ధంతి సభ, ర్యాలీలో పాల్గొని ఆయన మాట్లాడారు. లెనిన్ తాను మరణించి లెనినిజమై నిలిచాడని రష్యాలో విప్లవాన్ని విజయం చేసిన లెనిన్ చూపిన పోరాట బాటలోనే కాకరాపల్లి ఉద్యమం అంతిమ విజయాన్ని సాధిస్తుందన్నారు. కాకరాపల్లి పోరాటంలో ప్రాణత్యాగం చేసిన వీరులు జీరు నాగేశ్వరరావు, సీరపు ఎర్రయ్య, బత్తిన బారికయ్యల ఆశయాలకు అనుగణంగానే ఇక్కడ మత్స్యకార రైతాంగ ఉద్యమం చేపట్టాలని, కోర్కెల సాధన కోసం దీర్ఘకాలంగా రైతుల నిరవధిక నిరాహార దీక్షా శిబిరం ఇక్కడ సాగుతుందన్నారు. కాకరాపల్లి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణ యాజమాన్యానికి ప్రభుత్వం ఇచ్చిన భూముల జీవో 1108ను రద్దు చేసి , నిర్వాశిత మత్స్యకారులకు ప్రభుత్వం ఆ భూములను పంపిణీ చేయాలని తాండ్ర ప్రకాష్ డిమాండ్ చేశారు. 1917 నవంబర్ 7న రష్యాలో శ్రామిక రాజ్య స్వప్నాన్ని సాకారం చేసిన విప్లవ పోరాట యోధుడైన లెనిన్ ప్రపంచ శ్రామికజన పక్షపాతిగా నిలిచాడని ప్రధాన వక్తగా పాల్గొన్న అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్ అన్నారు. లెనినిజం రూపొందిన కాలం కన్నా నేడు సామ్రాజ్యవాదం మరింత విస్తృతంగా జనబాహుళ్యంలోకి చొచ్చుకుని వచ్చి దోపిడీ విశ్వరూపాన్ని ప్రదర్శిస్తూ విర్రవీగుతోందనీ అన్నారు. అర్ధవలస, అర్ధఫ్యూడల్ దేశాలకు లెనినిజం చూపిన సామ్రాజ్యవాద వ్యతిరేక, ఫ్యూడల్ వ్యతిరేక ప్రజా ప్రతిఘటనా పోరాటాలను నిర్మాణం చేయడం ద్వారానే కామ్రేడ్ లెనిన్‌కు నిజమైన నివాళులర్పించిన వాళ్ళమవుతామని సన్నశెట్టి అన్నారు. లెనిన్ శతవర్ధంతి సభకు ఏ ఐ కె యం యస్ జిల్లా నాయకులు కారుణ్య కేశవ అధ్యక్షత వహిస్తూ థర్మల్ పవర్ ప్లాంటుకు వ్యతిరేకంగా పోరాడిన ఉద్యమ కారులపై పెట్టిన అక్రమ కేసులను జగన్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఏఐకెయంయస్ జిల్లా నాయకులు నంబారి వెంకటరావు మాట్లాడుతూ 1108 జీవో రద్దు కోసం, అక్రమ కేసుల ఎత్తివేత కోసం, వలస పెత్తందారులు అక్రమంగా తంపర భూముల్లో వేసిన రొయ్యల చెరువులను ఎత్తివేయాలని డిమాండ్లతో పోరాటం సాగాలన్నారు. వీటి కోసం పెద్ద ఎత్తున రైతాంగం కదలాలని ఆయన కోరారు ఈకార్యక్రమంలో డికెయస్ నాయకులు ఉరజాన నానారావు, మత్స్యకార ఉద్యమ నాయకులు దమయంతి, చంద్రమ్మ, సింహాచలం, మురళి తదితరులు పాల్గొన్నారు.

రానున్నది టీడీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర -మందస/పలాస : రానున్న ఎన్నికల్లో టీడీపీ పార్టీ ఘన విజయం చెంది టీడీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషా అన్నారు. గురువారం మందస మండలంలో సొండిపూడి, బాలాజీపురం గ్రామాలకు చెందిన 45 కుటుంబాలు, పలాస మండలం రెంటికోట గ్రామానికి 35 కుటుంబాలు, కాంట్రగడ గ్రామానికి 10 కుటుంబాలు శిరీషా సమక్షంలో టీడీపీలో చేరారు. వీరికి పార్టీ కండువావేసి పార్టీలోకి ఆహ్వా నించారు. కార్యక్రమంలో చింతాడ లక్ష్మీ నారాయణ, గువ్వాడ లక్ష్మీనారాయణ, యానాది వాసు, బావన దుర్యోదన, దాసరి తాతారావు, బమ్మిడి కర్రయ్య, రట్టి లింగరాజు, తమిరి భాస్కర రావు, లబ్బ రుద్రయ్య, ఎం.నవీన్, వై.వాసుదేవ్, చింతాడ లక్ష్మీనారాయణ,లు పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర -మందస: పలాస నియోజకవర్గంలో జీడి, మామిడి, కొబ్బరి, వరి రైతాంగ సమస్యలు పరిష్కరించాలని మామిడి మాధవరావు కోరారు. గురువారం ప్రజాసంఘాల నాయకులు మందసలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీడి, కొబ్బరి, మామిడి, వరి పంటలకు గిట్టుబాటు ధర కల్పించి ప్రభుత్వమే కొనుగోలు చేయాలని, వంశధార సాగునీటి కాలువ ఇచ్ఛాపురం వరకు పొడిగించి బహుదానదికి అనుసందానం చేయాలని, తిత్లీ తుఫాన్ నష్ట పరిహారం అర్హులందరికి చెల్లించాలని, జీడిపిక్కలు 80కేజీల బస్తా 16వేలకు కొనేటట్లు ప్రభుత్వమే చర్యలు చేపట్టాలని తీర్మానించారు. కార్యక్రమంలో మామిడి మాధవరావు, బెస్తా కామేశ్వరరావు, దాసరి శ్రీరాములు, తామాడ త్రిలోచన కొర్ల హేమారావు చౌదరి, ధర్మారావు, గున్నయ్య, సింహాద్రి పాల్గొన్నారు.

జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ భగవంత్‌కేసరి డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడీ ప్రారంభం

విశాలాంధ్ర -శ్రీకాకుళం : థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న యాక్షన్‌ఎంటర్టైనర్ భగవంత్ కేసరి సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ఈ నెల 28వ తేదీన అందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు ప్రేక్షకులను బుల్లితెర, వెండితెరపై అలరిస్తున్న తారలు తమ జోడీతోకలిసి జంటగా తమలోని ప్రతిభను నిరూపించుకునేందుకు సూపర్ జోడీవేదికను జీ తెలుగు అందిస్తోందన్నారు. నందమూరి బాలకృష్ణ హ్యాట్రిక్ హిట్ భగవంత్కేసరి 28వ తేది సాయంత్రం 5:30 గంటలకు మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ ముఖ్య అతిథిగాసూపర్ జోడిప్రారంభం, ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు, జీతెలుగులో మాత్రమే ప్రసారమవుతుందన్నారు.

సక్సెస్ఫుల్ నాన్ఫిక్షన్ షోలతో అలరించిన జీ తెలుగు ఈఆదివారం సెలబ్రిటీ డ్యాన్స్ రియాలిటీ షో సూపర్ జోడిని ప్రారంభిస్తోందనీ తెలిపారు. చాలా రోజుల విరామం తర్వాత ప్రముఖ యాంకర్ ఉదయ భాను జీతెలుగు సూపర్ జోడి షోతో రీఎంట్రీ ఇవ్వనున్నారన్నారు. ఈ షోకి న్యాయనిర్ణేతలుగా ఎవర్గ్రీన్నటి మీనా, ప్రముఖ కొరియోగ్రాఫర్ రఘుమాస్టర్, హీరోయిన్శ్రీదేవి విజయ్‌కుమార్ వ్యవహరించనున్నారు. ఈసందర్భంగా జీ-తెలుగు 'బనావో బేటీకో షేర్' కాంటెస్ట్ని నిర్వహించనుందన్నారు. ఈ పోటీలో విజేతలుగా నిలిచిన వారు సర్ప్రైజ్ గిఫ్ట్ని పొందుతారనీ వివారించారు.

గోతులు పూడ్చాలంటూ సిటీజన్ ఫోరం నాయకులు డిమాండ్

విశాలాంధ్ర-ఆమదాలవలస: శ్రీకాకుళం, కొత్త రోడ్డు, ఆమదాల వలస, వై జంక్షన్ మధ్య రోడ్డు చదును చేయకుండా ఇంకెంతమందిని బలి కొంటారని ఆమదాలవలస సిటిజన్ ఫోరం నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గురువారం ఈ మార్గం మధ్యలోగల గోతులను ప్రయాణికుల మధ్య చూపిస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఇప్పటికే గత మూడు సంవత్సరాలుగా ఈ రోడ్డు ప్రమాదాలు కారణంగా పదిమంది మరణిం చారని, 36 మంది తీవ్ర గాయాలతో ఆసు పత్రి పాలై వైకల్యం చెందారని గుర్తు చేశారు. ఈ రోడ్డుపై వెళ్తున్న ప్రజాప్రతినిధులకు, అధి కారులకు కనీస చలనం లేదా అని బ్యానర్ ప్రదర్శిస్తూ ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. కనీసం గోతులు లేకుండా రోడ్డును సదులు చేసి ప్రయాణికుల ప్రాణాలు కాపాడాలని వారు కోరారు. చనిపోయిన వారి కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. యుద్ధ ప్రాతిపదికన గోతులు లేకుండా రోడ్డు సదువు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిటిజన్ ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జేజే మోహన్ రావు బొడ్డేపల్లి మోహన్‌రావు, కార్యవర్గ సభ్యులు సనపల అన్నాజీరావు, జి జగన్నాథం, కె.షణ్ముఖరావు, సింగు, నర్సింగరావు, సత్యం ఉన్నారు.

పెన్షనర్ల బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లను గౌరవించి వారికి రావల్సిన బకాయిలను తక్షణం చెల్లించాలని కోరుతు నిరసన కార్యక్రమాలకు రాష్ట్ర పెన్షనర్ల సంఘం పిలుపిచ్చిన నేపధ్యంలో గురువారం స్థానిక శాఖ ప్రతినిధులు తహశిల్దార్ ఎస్.గురుప్రసాద్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. స్థానిక సంఘం అధ్యక్షులు కె.మోహనరెడ్డి ఆధ్వర్యంలో బాగ జయపతి, బాలయ్య, ఆనంద్, క్రిష్ణ తదితరులు వినతి పత్రాన్ని సమర్పిస్తూ తమకు రావల్సిన బకాయిలను ప్రభుత్వం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 11వ పి.ఆర్.సి.లో తగ్గించిన అడిషనల్ క్వాంటమ్ యధావిధిగా అమలు చేయాలని, అంతకు ముందు ఇస్తున్నట్లు 70 ఏండ్లు నిండిన వారికి 10%, 75 సంవత్సరాలు నిండిన వారికి 15%గా పునరుద్దరించాలని, డి.ఆర్. బకాయిలు, 11వ పి.ఆర్.సి. ఎరియర్స్ చెల్లించాలని, హెల్త్‌కార్డు ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యం అందించి, మెడికల్ రీఎంబర్స్‌మెంట్ 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచాలనే డిమాండ్లను వినతిపత్రంలో పొందుపరిచారు. జిల్లా కేంద్రంలో 29న, విజయవాడలో రాష్ట్రస్థాయి వచ్చేనెల 05న జరిగే ధర్నా కార్యక్రమాలను పెన్షనర్లు విజయవంతం చేయాలని ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు కోరారు.

ఆమదాలవలస: పెన్షనర్లకు న్యాయంగా రావలసిన కరువు భత్యం, పిఆర్సి బకాయిలు వేల రూపాయలు పెన్షనర్లకు చెల్లించకుండా ఉసురు పోసుకుంటుందని పెన్షనర్ల సంఘం ఆగ్రహానికి గురి కావద్దని పెన్షనర్ల సంఘం డిమాండ్ చేసింది. గురువారం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. కాంటం ఆఫ్ టెన్షన్ పాతపద్ధతిలో చెల్లించాలన్నారు. ధర్నాలో పెన్షనర్ల సంఘ నాయకులు సురవరపు సిమ్మి నాయుడు, హనుమంతు వెంకట సత్యనారాయణ, బొడ్డేపల్లి మోహన్‌రావు, చంద్రశేఖర రావు, కే షణ్ముఖరావు, సిహెచ్ రాజారావు, సంజీవరావు, భానోజీరావు, కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

ప్రతిఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ఓటు ను ప్రతీ ఒక్కరూ వినియోగించు కావాలని, ఓటరుగా నమోదు కావడం మన కర్తవ్యం అని కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ వీ వేణుగోపాల్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాలలో ఓటర్ల దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా

స్వామ్య దేశంలో ఓటుకు చాలా ప్రాధాన్యత ఉందని, ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును వినియోగించు కావాలని, 18 ఏళు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు కావడం వారి ప్రధాన కర్తవ్యం అన్నారు. ఓటు హక్కు వినియోగం తో దేశ అభివృద్ధిలో భాగస్వాములం అవుతాం అన్నారు. ప్రతీ విద్యార్థి ఓటరుగా నమోదుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డి.విక్రమ్, ఎన్ఎస్ఎస్ పీఓ ఎం. నాగభూషణ రావు, అధ్యాప కులు ఆర్. సంతోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కోటబొమ్మాళి : ప్రజాస్వామ్య దేశంలో ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని, ఓటు విలువ తెలుసుకొని ఓటు హక్కును ఒక వజ్రాయుధంలా వినియోగించుకుంటూ ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదిగా నిలవాలని జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ రాఘువేంద్రమీనా పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గురువారం తహసీల్దార్ జామీ ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం నుంచి రైతుబజారు వరకు స్థానిక జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కుఅని, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని అన్నారు. ప్రజాస్వామ్య పరిపాలన ప్రభుత్వం ఏర్పాటు కొరకు సమర్థవంతమైన నాయకుడిని ఎన్ను

కొనుటకు నూటికి నూరు శాతం ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనాలన్నారు. తద్వారా సమాజాభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయన్నారు. అనంతరం వాహన చోదకులకు, విద్యార్థులకు ఓటుపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్ధార్ ఆర్.మధు, కె.రాము, ఆర్ఐలు శివ, వీఆర్వోలు, కళాశాల అధ్యాపకులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

ఎల్ఎన్‌పేట : లక్ష్మీనర్సుపేట గ్రామంలో ప్రభుత్వ

జూనియర్ కళాశాల ఆవణంలో గ్రామ సచివాలయం సిబ్బంది ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్, దివ్యాంగ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయుకుడు,ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లయన్ డా॥ఎం.కె మిశ్రో, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, ఉమెన్ వెల్ఫేర్ సెక్రటరీలు భాగ్యలక్ష్మి, క్రిష్టవేణి, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్ లక్ష్మీనారాయణ, కళాశాల అధ్యాపకులు వాలంటీర్లు, విద్యార్థి, విద్యార్థునులు పాల్గొన్నారు.

హిరమండలం : ప్రజాస్వామ్యం నకు ఓటు వజ్రాయుధం అని తహసీల్దార్ బెహరా మురళి మోహన్ అన్నారు. గురువారం హిరమండలం ఎబి రహదారి పై 14 వ జాతీయ ఓటరు దినోత్సవ ర్యాలీ విద్యార్థులు, ఉపాధ్యాయులు, అధికారులు తో తహసీల్దార్ బి మురళి మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బి మురళి మోహన్ మాట్లాడుతూ 18 సంత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకో వాలని ఓటు హక్కు

జన్మ హక్కు అని ఓటు విలువ ప్రతీ ఒక్కరూ తెలుసు కొని ఎన్నికల్లో నిర్భయంగా నచ్చిన వారికి ఓటు వేసుకొని ప్రజాస్వామ్యం ను కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 టి.షణ్ముఖరావు, డీటీ బి.వెంకట్‌రమణ, రెవిన్యూ సిబ్బంది, రామేశ్వరి డిగ్రీ కళాశాల విద్యార్థులు, ఏవో జి సురేష్, అధ్యాపకులు, హిర మండలం ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలస : ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడేందుకు ఓటు ఎంతో విలువైనదని తాసిల్దార్ ఎస్ గణపతిరావు అన్నారు. గురువారం 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయం నుండి వన్ వే జంక్షన్

వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. మానవహారం నిర్మించి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం తహసిల్దార్ వారి కార్యాలయం నందు సమావేశం నిర్వహించి ఓటు ఎలా నమోదు చేసుకోవాలి, ఓటు వేసే విధానం ఈవీఎంలు ద్వార అవగాహన కల్పించారు. ఓటు ప్రాధాన్యత గూర్చి తహసిల్దార్ ఎస్. గణపతి రావు వివరించారు. ఓటు హక్కు విని యోగించు కుందాం ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టు కుందామని నినాదాలు చేశారు. అనంతరం యువ ఓటర్లకు, వయోవృద్ధ ఓటర్లకు, అంగవైకల్యం ఓటర్లకు సన్మా నించారు. ఈ కార్యక్రమంలో ఉప తహశి ల్దార్(ఎన్నికలు) మురళీధర్ నాయక్, ప్రిన్సిపాల్ శ్యామసుందర్, అధ్యపక్షులు రవిబా బు, తిరుపతి రావు, కార్యాలయం సిబ్బంది వున్నారు.

కాశీబుగ్గ : ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పలాస ఆర్డీవో భరత్‌నాయిక్ అన్నారు. గురువారం కాశీబుగ్గ ఉన్నత

పాఠశాలలో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ముందుగా కాశీబుగ్గ మూడు రోడ్లు కూడలి నుంచి పలాస ఆర్టీసి కాంప్లెక్సు వరకు విద్యార్థులతో ఓటు హక్కుపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాశీబుగ్గ బస్టాండ్ వద్ద మానవహారం చేపట్టి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో భరత్‌నాయిక్ మాట్లాడుతూ ఓటర్లంతా చైతన్యవంతంగా ఉండాలని, తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్.మధుసూధన రావు, ఎన్నికల డి.టి రాంబాబు, హ్యూమన్ రైట్స్ మిషన్‌ల రాష్ట్రఉపాధ్యక్షులు డాక్టర్ కుమార్‌నాయిక్, జెడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు చిన్నంనాయుడు, రెవిన్యూ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరు : ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని తహశీల్దార్ అప్పల స్వామి అన్నారు. గురువారం తహశీల్దార్ కార్యాలయం నుంచి వజ్రపుకొత్తూరు బస్టాండ్ వరకు విద్యార్థులు, రెవిన్యూ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటు నమోదు చేసుకొనని వారు వెంటనే ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ర్యాలీలో డిప్యూటీ తహశీల్దార్ గిరి, ఆర్.ఐ పవిత్ర, విఆర్వో వెంకటరావులు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి : ప్రభుత్వ జూనియర్ కళాశాల సరుబుజ్జిలిలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాబిల్లి భూషణరావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులందరూ ఓటును నమోదు చేసుకొని, రాబోయే ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించు కోవాలని తెలిపారు. అనంతరం కళాశాల నుంచి సరుబుజ్జిలి జంక్షన్ వరకూ భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఇతర కళాశాల విద్యార్థులు, రెవెన్యూ సిబ్బంది భాగస్వామ్యంతో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రమేష్ సాహు ఆధ్వర్యంలో ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. ఈ

కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సంతబొమ్మాళి : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దండుగోపాలపురంలో విద్యార్థులకు గురువారం వ్యాసరచన పోటీ నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య మనుగడ, పటిష్టం ఓటరుపై ఆధారపడి ఉన్నందున కేంద్ర రాష్ట్ర ఎన్నికల సంఘాలు ఓటర్లను చైతన్యం చేయుటకుగాను జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుతున్నారన్నారు. తల్లితండ్రులకు ఓటు విలువ తెలియచెప్పాలని విద్యాసంస్థలలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, రవికుమార్, విజయలక్ష్మి, మార్కండేయులు, క్రిష్ణవేణి, సి ఆర్ పి గిరి, రోజా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కవిటి : జాతీయ ఓటర్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశాలు మేరకు కవిటి తహసీల్దార్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కవిటి ఎస్విజె డిగ్రీ ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఎస్ వి జే కాలేజీ నుండి కవిటి బస్ స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. బస్ స్టాండ్ కూడలిలో మానవహారం చేపట్టారు.అనంతరం ఓటర్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రామచంద్రరావు, ఎంపీడీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఓటు హక్కుతో ప్రజాస్వామ్యం కాపాడాలని న్యాయంగా ఓటు వినియోగించికోవాలని ఓటు ద్వారా మంచి ప్రభుత్వం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం వీఆర్వోలు సల్ల నారాయణ, కల్పన, కవిటి తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఎస్‌విజే డిగ్రీ ప్రిన్సిపాల్, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్.ఎస్.ఎస్. ఆధ్వర్యంలో గురువారం కళాశాల విద్యార్థులు ప్రతిజ్ఞ,ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పేడాడ రాజేశ్వరరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పి.ఒ. జె. పాపారావు,జి. విష్ణుమూర్తి,పి. హరి,కె. ఉగాది నాయుడు, బి.శ్రీను బాబు,డి.అనసూయ, కె.కరుణశ్రీ, బి.రమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.